రాగిజావతో విద్యార్థులకు ఆరోగ్యం

మేయర్ గొలగాని హరి వెంకట కుమారి



అడవివరం జిల్లా పరిషత్ హైస్కూల్లో విద్యార్థులకు రాగి జావ అందిస్తున్న మేయర్ హరి వెంకటకుమారి

సింహాచలం: బడికి వెళ్లే పిల్లలకు పౌష్టికాహారం అందించాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి జగనన్న గోరుముద్దలో మరో పౌష్టికాహారంగా రాగిజావను చేర్చారని మేయర్ గొలగాని హరి వెంకట కుమారి తెలిపారు. జీవీఎంసీ 98వవార్డు పరిధి అడవివరం జిల్లా పరిషత్ హైస్కూల్‌లో రాగిజావ అందించే కార్యక్రమాన్ని ఆమె మంగళవారం ప్రారంభించారు. పలువురు విద్యార్థులకు రాగిజావ అందించిడంతో పాటు ఆమె రుచి చూశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 44వేల 392 ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లోని విద్యనభ్యసిస్తున్న 37 లక్షల 63వేల 698మంది విద్యార్థులకు రాగి జావ అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం అదనంగా మరో రూ.86 కోట్లు ఖర్చు చేస్తుందన్నారు. బడి పిల్లలు ఆరోగ్యంగా ఉండేందుకు, వారిలో ఐరన్, కాల్షియం పోషక లోపాలను నివారించేందుకు రాగిజావ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ప్రతీ మంగళ, గురువారం, శనివారం బెల్లం కలిపిన రాగిజావ అందించడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటికే జగనన్న గోరుముద్దలో భాగంగా వారానికి 15 రకాల పోషకాహారాన్ని అందించడం జరుగుతోందని, అలాగే ప్రతీరోజూ మెనూ మార్చి రుచికరమైన, ఆరోగ్యకరమైన,నాణ్యతతో కూడిన మధ్యాహ్న భోజనాన్ని బడిపిల్లలకు అందించడం జరుగుతోందన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జోన్-8 జెడ్సీ మల్లయ్యనాయుడు, 98వ వార్డు కార్పొరేటర్ పి.వి.నరసింహం, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఇమంది పైడిరాజు, ఉపాధ్యాయులు, వైఎస్సార్‌సీపీ 98వవార్డు ఇన్‌చార్జి ఎర్ర వరహా నరసింహం, నాయకులు లంక సత్తిబాబు, శిడగం తాతబాబు టి.రాము పాల్గొన్నారు.

అట్టహాసంగా రాగిజావ పంపిణీ

సింహాచలం: పెందుర్తి మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు రాగిజావ అందించే కార్యక్రమం మంగళవారం అట్టహాసంగా ప్రారంభమైంది. ఆయా పాఠశాలల్లో బెల్లం కలిపిన రాగిజావను మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకులు రుచికరంగా తయారుచేశారు.



విద్యార్థులకు రాగిజావ పంపిణీ చేస్తున్న ఎంపీపీ సూర్యకుమారి, జెడ్పీ వైస్ చైర్మన్ తుంపాల



విద్యార్థులకు రాగి జావ అందజేస్తున్న పరవాడ ఎంపీపీ వెంకటపద్మలక్ష్మి

- జీవీఎంసీ 97వవార్డు చినముషిడివాడ శాంతి నగర్‌లోని జిల్లా పరిషత్ హైస్కూల్ తదితర పాఠశాలల్లో వార్డు కార్పొరేటర్ శానాపతి వసంత కార్యక్రమాన్ని ప్రారంభించి విద్యార్థులకు రాగిజావ అందజేశారు.
- జీవీఎంసీ 94వవార్డు వేపగుంట జిల్లా పరిషత్ హైస్కూల్లో విద్యార్థులకు రాగిజావను వైఎస్సార్ సీపీ 94వవార్డు అధ్యక్షుడు ఆదిరెడ్డి మురళి అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మావతి పాల్గొన్నారు.
- పెందుర్తి మండలం ఎస్ఆర్‌పురం, వాలిమెరక జుత్తాడలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఎంపీపీ మధుపాడ నాగమణి రాగిజావ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు.
- జీవీఎంసీ 95వవార్డు పాపయ్యరాజుపాలెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో వార్డు కార్పొరేటర్ ముమ్మన దేముడు విద్యార్థులకు రాగిజావ అందించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.
- 97వవార్డు పరిధిలోని శాంతినగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో వైఎస్సార్‌సీపీ వార్డు అధ్యక్షుడు మెంటి మహేష్ రాగిజావ విద్యార్థులకు అందజేశారు.



ఎస్ఆర్‌పురంలో రాగిజావ అందజేస్తున్న పెందుర్తి ఎంపీపీ నాగమణి

రాగిజావతో ఆరోగ్యం

పరవాడ: స్థానిక జెడ్పీ బాలికల పాఠశాలలో మంగళవారం రాగిజావ పంపిణీని ఎంపీపీ పైల వెంకట పద్మలక్ష్మి ప్రారంభించారు. పాలిచ్చే తల్లులు, గర్భవతులు, బడి పిల్లల ఆరోగ్యం మెరుగుపడడం కోసం ముఖ్యమంత్రి ఈ రాగిజావ పంపిణీ కార్యక్రమం ప్రవేశపెట్టారన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ సిరపరపు అప్పలనాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు కోన రామారావు, ఉప సర్పంచ్ బండారు రామారావు, ఎంఈవో సునీత, హెచ్ఎం కుమారి పాల్గొన్నారు. వాడచీపురుపల్లి జెడ్పీ పాఠశాలలో వైస్ ఎంపీపీ బి.అప్పలరాజు .. ముత్యాలమ్మపాలెం పాఠశాలలో సర్పంచ్ చింతకాయల సుజాతముత్యాలు, వెన్నలపాలెం ఎంపీపీ పాఠశాలలో సర్పంచ్ వెన్నల అప్పారావు, పరవాడ బీసీ కాలనీలో ఎలిమెంటరీ పాఠశాలలో పార్టీ సీనియర్ నాయకుడు పైల అప్పారావు విద్యార్థులకు రాగిజావ పంపిణీ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

మల్లునాయుడుపాలెంలో..

సబ్బవరం: విద్యార్థులకు పౌష్టికాహారం అందించడమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి లక్ష్యమని జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ తుంపాల అప్పారావు అన్నారు. మండలంలోని మల్లునాయుడుపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంపీపీ బోకం సూర్యకుమారితో కలిసి విద్యార్థులకు రాగిజావ పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సబ్బవరపు ముత్యాలనాయుడు, పార్టీ జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు పాలిశెట్టి సురేష్ రాజ్, తహసీల్దార్ బి. సత్యనారాయణ, ఎంపీడీవో రమేష్ నాయుడు, ఎంఈవో ఎస్. అప్పలరాజు, సబ్బవరపు త్రినాథ రామకాసు పాల్గొన్నారు.

- రావలమ్మపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సర్పంచ్ సబ్బవరపు నారాయణమూర్తి విద్యార్థులకు రాగిజావ పంపిణీ చేశారు.హెచ్ఎం పి. జ్యోతితో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నూకాలమ్మా.. కరుణించమ్మా

- ఘనంగా కొత్త అమావాస్య పూజలు
- నూకాంబిక ఆలయాలకు పోటెత్తిన భక్తులు
- విశేషంగా సాంస్కృతిక కార్యక్రమాలు

సింహాచలం: కొత్త అమావాస్య పురస్కరించుకుని నూకాంబిక ఆలయాలకు భక్తులు పోటెత్తారు. క్యూలో నిరీక్షించి మరీ అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. జీవీఎంసీ 98వ వార్డు చాకిరేవుకొండ ప్రాంతంలో నూకాంబిక అమ్మవారి ఆలయానికి ఉదయం నుంచి భక్తులు విశేషంగా తరలివచ్చారు. చీరలు, పసుపుకుంకుమలు సమర్పించి మొక్కు తీర్చుకున్నారు. ఆలయ కమిటీ భక్తులకు ప్రసాద వితరణ చేసింది. రాత్రి అమ్మవారి ఊరేగింపు కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు.

- పాత అడవివరంలోని ఎస్సీకాలనీలోని నూకాంబిక అమ్మవారిని భక్తులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున దర్శించుకున్నారు. సింహాచలం దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యుడు గంట్ల శ్రీనుబాబు కుటుంబసమేతంగా అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు.
- పెందుర్తిలో నూకాంబిక అమ్మవారి జాతరను మంగళవారం వైభవంగా నిర్వహించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు అమ్మవారి దర్శనానికి భక్తులు తరలివచ్చారు. వర్తక సంఘం అధ్యక్షుడు ఆళ్ల రామారావు ఆధ్వర్యంలో ఘనంగా ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.
- జీవీఎంసీ 95వవార్డు పరిధి వరలక్ష్మినగర్‌లో కొలువుదీరిన నూకాంబిక అమ్మవారిని 95వవార్డు కార్పొరేటర్ ముమ్మన దేముడు దర్శించుకుని పూజలు నిర్వహించారు. అలాగే వైఎస్సార్‌సీపీ నాయకులు సూరిశెట్టి సూరిబాబు, గంట్ల నరసింహామూర్తి, దేముడుబాబు, రాంబాబు, త్రినాథ్, జల్లుబాబు, కిరణ్‌కుమార్ తదితరులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించారు.



నూకాంబిక అమ్మవారిని దర్శించుకున్న ఎంపీపీ వెంకటపద్మలక్ష్మి శ్రీనివాస్, నాయకులు



అమ్మవారి దర్శనానికి బారులు తీరిన భక్తులు

పరవాడ మండలంలో..

పరవాడ: మండలంలో నూకాంబిక అమ్మవారి జాతరను మంగళవారం ఘనంగా నిర్వహించారు. గ్రామాల్లో ఆలయాలు, పొలిమేరల్లోని వేప చెట్ల వద్దకు వెళ్లి అమ్మవారికి పసుపు కుంకుమలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. పరవాడ గ్రామంలో కొలువుదీరిన నూకాంబిక అమ్మవారిని ఎంపీపీ పైల వెంకటపద్మలక్ష్మి, రాష్ట్ర సీఈసీ సభ్యుడు పైల శ్రీనివాసరావు, సర్పంచ్ సిరపరపు అప్పలనాయుడు, మాజీ సర్పంచులు పైల అప్పారావు, చుక్క రాము నాయుడు, ఉప సర్పంచ్ బి.రామారావు, రైతు సంఘం అధ్యక్షుడు రెడ్డి శ్రీనివాసరావు అమ్మవారికి మొక్కులు చెల్లించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో భారీ అన్నసమారాధన నిర్వహించారు.



95వవార్డులోని నూకాంబిక అమ్మవారికి పూజలు నిర్వహిస్తున్న కార్పొరేటర్ ముమ్మన



అమ్మవారిని దర్శించుకుంటున్న గ్రామ పెద్దలు

- గండివానిపాలెంలో కొలువుదీరిన నూకాంబిక అమ్మవారిని పెందుర్తి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి అన్నంరెడ్డి అజేయ్‌రాజ్ దర్శించుకున్నారు.
- వెన్నలపాలెం గ్రామ ప్రజలు ఇలవేల్పు నూకాంబిక అమ్మవారి పండగను సర్పంచ్ వెన్నల అప్పారావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. భక్తులకు పుచ్చకాయ ముక్కలు పంపిణీ చేశారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో అన్న సమారాధన నిర్వహించారు.

సబ్బవరం: పెదనాయుడుపాలెంలో కొలువైన నూకాలమ్మ జాతరను మంగళవారం వైభవంగా నిర్వహించారు. సాయంత్రం అమ్మవారి సన్నిధిలో నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. అమ్మవారిని దర్శించుకున్నవారిలో సర్పంచ్ దెడ్డం ప్రసాదరావు, వైఎస్సార్‌సీపీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు కొటాన రాము, ఎంపీటీసీ బైలపూడి దేముడు తదితరులు ఉన్నారు.

ఉపాధి పనులు పరిశీలించిన కేంద్ర బృందం

పరవాడ: మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను మంగళవారం కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ బృందం పరిశీలించింది. సామాజిక తనిఖీ కేంద్ర బృందంలో హెచ్.కె.ముఖర్జీ, జె.కె. బాటియా, బోస్, జిల్లా డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ సందీప్ ఉన్నారు. ఎన్ఆర్ఈజీఎస్ పనుల్లో భాగంగా కలపాక రామసాగరం చెరువు, భర్నికం కట్టవాని చెరువు, కలపాకలో గ్రామ సచివాలయ భవనం, కేటిల్ పాండ్‌ను పరిశీలించారు. మస్టర్ వెరిఫికేషన్, లేబర్, మెటీరియల్, ఎన్ఆర్ఈజీఎస్ రికార్డులను క్షుణ్ణంగా ఈ బృందం తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేసింది. ఈ కేంద్ర బృందం వెంట పరవాడ ఎంపీడీవో వి.హేమసుందర్రావు, ఏపీడీ మాణిక్ కుమార్, సర్పంచ్‌లు కనకారావు, పూజాశేఖర్ పాల్గొన్నారు.

'స్థాయిమరిచి విమర్శలా..'

పరవాడ: ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్‌పై టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు వియ్యపు చిన్న స్థాయి మరిచి విమర్శలు చేయడం మానుకోవాలని వైఎస్సార్‌సీపీ మండల పార్టీ అధ్యక్షుడు కోన రామారావు అన్నారు. మంగళవారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. అసెంబ్లీలో గృహ నిర్మాణశాఖపై చర్చలో భాగంగా ఎమ్మెల్యే అదీప్‌రాజ్ మాట్లాడుతూ నవరత్నాల్లో భాగంగా పార్టీలు, కులమతాలకు అతీతంగా జగనన్న ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారన్నారని గుర్తు చేశారు.

కూలిన పాఠశాల ప్రహరీ

పరవాడ: మండలంలోని దిబ్బల గొర్లివానిపాలెం ఎలిమెంటరీ పాఠశాల భవనం చుట్టూ నిర్మించిన రక్షణ గోడ ఇటీవల కురిసిన వర్షానికి నాని కూలిపోయింది. రక్షణ గోడ మరమ్మతులకు నోచుకున్నప్పటికీ అధికారులు కనీస చర్యలు చేపట్టలేదు.

గ్రామీణ క్రీడాపోటీల్లో తానాం గురుకుల విద్యార్థుల సత్తా

పరవాడ: సింహాద్రి ఎన్టీపీసీ యాజమాన్యం ఇటీవల నిర్వహించిన క్రీడా పోటీల్లో తానాం గురుకుల పాఠశాల విద్యార్థులు విశేష ప్రతిభ కనబర్చారు. ఈ మేరకు మంగళవారం పాఠశాలలో ప్రిన్సిపాల్ బి.అప్పలనాయుడు విజేతలను అభినందించారు. ఈ నెల 20న లంకెలపాలెం జెడ్పీ పాఠశాలలో సింహాద్రి ఎన్టీపీసీ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో అథ్లెటిక్స్‌లో లాంగ్ జంప్, షాట్ పుట్, 600 మీటర్లు, 200 మీటర్లు రన్నింగ్ పోటీల్లో పాఠశాలకు చెందిన తనుశ్రీ ప్రథమ స్థానంలో నలిచి బంగారు పతకం సాధించింది. 600 మీటర్ల రన్నింగ్‌లో పదో తరగతి విద్యార్థి లోహిత ప్రథమ స్థానం, 9వ తరగతి విద్యార్థి మీకా ద్వితీయ స్థానం సాధించింది. కబడ్డీ, ఖోఖో, త్రోబాల్ పోటీల్లో పాఠశాలకు చెందిన విద్యార్థినులే ప్రథమ స్థానంలో నిలిచి ట్రోఫీలు, వ్యక్తిగత బహుమతులు గెలుపొందారు. విజేతలైన విద్యార్థులతో పాటు ఫిజికల్ డైరెక్టర్ శ్యామలను ప్రిన్సిపాల్ బి.అప్పలనాయుడు ప్రత్యేకంగా అభినందించారు.



సాధించిన ట్రోఫీతో విద్యార్థులు, ఉపాధ్యాయులు

యూటీఎఫ్ నూతన కార్యవర్గం ఎన్నిక



ప్రమాణం చేస్తున్న యూటీఎఫ్ నూతన కార్యవర్గం

సబ్బవరం: ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(యూటీఎఫ్) సబ్బవరం మండల కౌన్సిల్ సమావేశం స్థానిక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన యూటీఎఫ్ జిల్లా అధ్యక్షురాలు వత్సవాయి శ్రీలక్ష్మి మాట్లాడుతూ ఉపాధ్యాయులకు యాప్స్,ఆన్‌లైన్ వర్కుల నుంచి విముక్తి కలిగించాలన్నారు. బోధనకే పరిమితం చేసి పాఠశాలలను బలోపేతం చేయాలని కోరారు.

ఈ సందర్భంగా సబ్బవరం మండల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల శాఖ గౌరవ అధ్యక్షుడిగా బి. నాగరాజు, అధ్యక్షుడిగా సీహెచ్ భాస్కరరావు, ప్రధాన కార్యదర్శిగా పి. తమ్మారావు ఎన్నికయ్యారు. అలాగే ఉపాధ్యక్షుడిగా కేవీ రమణ, సహ అధ్యక్షుడిగా బి.కామేశ్వరీదేవి,కోశాధికారిగా ఎస్‌కే అజారుద్దీన్, కార్యదర్శులుగా ఎన్. సోమేశ్వరరావు,త్రివేణి, భాస్కరరావు, జిల్లా కౌన్సిలర్లుగా బీఎస్ గోవింద,కె. విశ్వనాథంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.